తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 13, ఫిబ్రవరి 2024




## ముసలిమడుగులో క్షయ వ్యాధి కలకలం

- ఇద్దరు విద్యార్థుల నుంచి వ్యాప్తి. - జలుబు దగ్గు తో బాధపడుతున్న విద్యార్థినీలు.
- వైద్య పరీక్షలు చేయిస్తున్నాం అంటున్న ప్రిన్సిపల్.



2 లో..

## ఆయిల్ మాఫియా



- ఐదేళ్లుగా ఆగని దందా
- లక్షల్లో మామూళ్లు
- అడ్డు చెప్పని అధికారులు
- పామ్ ఆయిల్ ట్యాంకర్ల నుంచి అక్రమంగా దిగుమతి.
- అశ్వారావుపేట,సీతా నగరం ఫ్యాక్టరీల నుంచి హైదరాబాద్ కు రవాణా.
- సత్తుపల్లి, మేడి శెట్టి వారి పాలెం ప్రాంతాలలో దర్జాగా కొనసాగుతున్న ఆయిల్ దందా.
- హెూటల్స్,తోపుడు బండ్లు కు సరఫరా.
- గుట్టు రట్టు చేసిన సత్తుపల్లి పోలీసులు. కొనసాగుతున్న దర్యాప్తు



2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ఆయిల్ మాఫియా సామ్రాజ్యం విస్తరిస్తుంది. ట్యాంకర్ల డ్రైవర్లతో డీల్ కుదుర్చుకున్న మాఫియా ముఠా అక్రమంగా ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేయని పామాయలను డ్రమ్ములలో నింపుకుని సొమ్ము చేసుకుంటుంది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత




2 లో..



## రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తేవాలి

జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



2 లో..

## కావ్య హాస్పిటల్స్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు






2 లో..

## ఇందిరమ్మ డెయిరీని ఆదర్శంగా తీర్చిదిదాలి..

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



2 లో..

## సమస్యలు సత్వరం పరిష్కరించాలి



3 లో..

# ఇందిరమ్మ డెయిరీని ఆదర్శంగా తీర్చిదిదాలి..

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

మధిర :సూర్య (మేజర్ న్యూస్)
ఇందిరమ్మ డెయిరీని ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం మధిర మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, బ్యాంకర్లు, డెయిరీ రైతులతో ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మండలానికి 4 వేల మందికి తక్కువ కాకుండా 20 వేల మంది సభ్యులను చేర్చాలన్నారు. 2014 లో ఇందిరమ్మ డెయిరీకి 4159 మంది సభ్యులు, రూ. 1100 ల చొప్పున వాటా ధనం కల్గి ఉన్నారన్నారు. రోజుకు లక్ష లీటర్ల పాలు పాల శీతలీకరణ యూనిట్ కు పంపే లక్ష్యంగా కార్యాచరణ చేయాలన్నారు. క్రొత్తగా చేరే సభ్యులకు వాటా ధనం ఎంత చెల్లించాలో త్వరలో నిర్ణయించి సమాచారం ఇస్తామన్నారు. సాధారణ మౌళిక సదుపాయాల కల్పన కు వాటా ధనం ఉపయోగించాలన్నారు. సాధారణ మౌళిక సదుపాయాల కల్పన కు వాటా ధనం ఎంత అవసరమో డిపిఆర్ తయారుచేయాలన్నారు. పాడి గేదెలు సభ్యులు సబ్సిడీ, లోన్ లతో సమకూర్చుకుంటారని ఆయన తెలిపారు. గ్రామాల వారిగా పశు సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, వాటి నిర్వహణ విషయమై కార్యాచరణ చేయాలన్నారు. పశుగ్రాసం, మిల్చింగ్ విషయమై, గ్రామంలోనే, సభ్యులను భాగస్వామ్యం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రవాణా వాహనాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించడానికి బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. గోకుల్ మిషన్ పథకాన్ని స్టడీ చేయాలని, ఇందిరమ్మ డెయిరీలో ఇట్టి పథకాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవచ్చొ ఆలోచన చేయాలని అన్నారు. మిల్చింగ్ యంత్రాలను కొన్నిచోట్ల ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టాలని ఆయన తెలిపారు. ఓపి, డిపిఎం ల, మండల సమాఖ్య, వివో, ఎస్ హెచ్ జి సమావేశాలు చేపట్టి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ డెయిరీ ప్రాజెక్టును గ్రాండ్ సక్సెస్ చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో బ్యాంకర్లు, ఏపీఎం లు, డెయిరీ రైతులు ఇందిరమ్మ డెయిరీ పై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, డిపిఎం, ఏపీఎం లు, బ్యాంకర్లు, డెయిరీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముసలిమడుగులో క్షయ వ్యాధి కలకలం



**సూర్య బ్యూరో/వైరా మేజర్ న్యూస్ు**
వైరా మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో ఉన్న ట్రై బల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో క్షయ వ్యాధి కలకలంకలకలం రేపు తుంది. ఈ కళాశాలలో పలువురు విద్యార్థినీలు క్షయ వ్యాధి లక్షణాల తో బాధపడుతున్నారు. అంతేకాకుండా విద్యార్థినిలు జలుబు దగ్గుతోసతమతమవుతున్నారు. మరి కొంతమంది విద్యార్థినీలు తమకు సరిగా గాలి ఆడటం లేదని చెబుతున్నారు. ఈ పాఠశాలలో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 570 మంది విద్యార్థినిలు చదువుతున్నారు. ముందుగా ఇద్దరు విద్యార్థినిలకు ఈ వ్యాధి వ్యాప్తి చెందినట్లు తెలిసింది. వారి ద్వారా తోటి విద్యార్థినీలకు ఈ వ్యాధి వ్యాప్తి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మరికొంతమంది విద్యార్థినిలకు క్షయ వ్యాధి పరీక్షలు చేయించేందుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఏర్పాటఏర్పాట్లు చేస్తున్నారు. దగ్గు జలుబుతోపాటు తుమ్ములు వచ్చినప్పుడు గాలి ద్వారా క్షయ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. అయితే క్షయ వ్యాధి ఉన్న విద్యార్థినీల నుంచి తమకు వ్యాధి వ్యాప్తి చెందుతుందని మిగిలిన విద్యార్థినిలు ఆందోళన చెందుతున్నారు. జలుబు దగ్గు గాలి ఆడకపోవటం వంటి సమస్యలతో విద్యార్థినీలు బాధపడుతున్నట్టు తెలుస్తుంది. జిల్లా వైద్య శాఖ అధికారులు స్పందించి ఈ పాఠశాలలో విద్యార్థినిలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి బారిన పడకుండా చూడాలని విద్యార్థినీల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆయిల్ మాఫియా





ఇదంతా ఎక్కడా అని ఆశ్చర్యపోతున్నారా. దినదినాభివృద్ధి చెందుతున్న మన సతుపల్లిలో. అవును మీరు వింటున్నది నిజమే మన సత్తుపల్లి మాఫియా కేంద్రంగా మారుతుంది. మట్టి మాఫియా, లిక్కర్ మాఫియా తెలుసు కానీ ఈ ఆయిల్ మాఫియా సంగతేంటి అనుకుంటున్నారా అక్కడికే వస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా , చింతలపూడి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గల పామాయిల్ ఫ్యాక్టరీ నుండి రోజుకి పదుల సంఖ్యలో పామాయిల్ నింపుకున్న ట్యాంకర్లు మేడిశెట్టి వారి పాలెం సత్తుపల్లి మీదుగా వంటనూనె దూర ప్రాంతాలకు రవాణా అవుతుంది. అయితే కొందరు మాఫియాగా ఏర్పడి అడ్డదారుల్లో ట్యాంకర్ల నుంచి వంట నూనెను అక్రమంగా డంపు చేస్తూ లక్షలు రూపాయలు దండుకుంటున్నారు. మండల పరిదిలోని తాళ్ళమడ, మేడిశెట్టి వారి పాలెం అడ్డరోడ్డు ఏరియాలలో రాత్రి ,పగలు అనే తేడా లేకుండా ప్రతిరోజు టాంకర్ల నుంచి వంట నూనెను అక్రమంగా డ్రమ్ములలో నింపి నిర్మానుష్యంగా ఉండే ప్రదేశాలలో డంపి చేస్తున్నారు.తర్వాత ఈ ఆయిల్ ను పట్టణ,మండలంలోని చురు వ్యాపారులకి, హెూటల్స్ కి,తోపుడు బండ్లు కు వంటనూనెగా సరఫరా చేస్తున్నారు. హెూటల్స్ వారు కూడా ఇలాంటి ఆయిల్ తో బజ్జీలు, బోండాలు, గారెలు.. పలు పిండి వంటకాలు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. సోమవారం సిఐ టి కిరణ్ కుమార్ దాడులు చేసి ఆయిల్ మాఫియా గుట్టను రట్టు చేశారు. అక్రమంగా నిలువచేసిన ఆయిల్ డ్రమ్ములను సీజ్ చేసి స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

సూర్య ప్రతినిధి ఖమ్మం బాధితులు పోగొట్టుకున్న/చోరీకిగురైన 20 మొబైల్ ఫోన్లనుసెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు సైబర్ క్రైమ్ ఏసీపీ శంకర్ సోమవారం తెలిపారు.బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు ఏసీపీ చేతుల మీదుగా అప్పగించారు ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఏసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో ఇప్పటివరకు సుమారు 30లక్షల విలువ గల550 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్కటి లక్షాయాభైవేల నుండి10వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్నా /చోరీకిగురైనా పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించటం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రంజిత్ కుమార్ ,విజయ్, కానిస్టేబుల్స్ సంతోష్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తేవాలి

ఖమ్మం, (సూర్య బ్యూరో):రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టర్, మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 పురస్కరించుకుని, రోడ్డు భద్రతపై కళాజాత బృందం ద్వారా ప్రచారం చేపట్టి, ప్రజల్లో అవగాహనకు ఏర్పాటుచెందిన రోడ్డు భద్రతా చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ బి. శంకర్, మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కావ్య హాస్పిటల్స్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్: కావ్య హాస్పిటల్స్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . సుమారుగా 150 పైన రోగులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. రెండు సంవత్సరములుగా కావ్య హాస్పిటల్స్ ఖమ్మం ని ఆదరించిన యావత్ ప్రజానీకానికికావ్య హాస్పిటల్స్ ఖమ్మం మేనేజింగ్ డైరెక్టర్ డా.కావ్యచంద్ యలమూడి , చైర్మన్ రవీందర్ యలమూడి , ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

# యస్.బి.ఐ.టి.లో ప్రాంగణ నియామకాలకు 51 మంది ఎంపిక



**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

ప్రముఖ బహుళజాతి కంపెని "టి.వి.యస్. సుందరం" తమ కళాశాలలో సోమవారం ఆపరేటింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 51 మంది విద్యార్థులు ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా కంపెనీ నిర్వహించిన పలు పరీక్షలలో మొత్తం 128 మంది విద్యార్థులు పాల్గొనగా మొదట దశకు 71 మంది ఎంపికైనట్లు, తుది మౌకిక పరీక్షలో 51 మంది ఉద్యోగార్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 240 లక్షల రూపాయల వేతనం లభిస్తుందని ఆయన వెల్లడించారు. అదే విదంగా విద్యార్థుల అభీష్టం మేరకు ఆయా రంగాలలో యాజమాన్యం తర్ఫీదును కూడా అందిస్తునట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొ ని వృద్ధిలోకి రావాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి మాట్లాడుతూ యాజమాన్యం అందించిన శిక్షణల వల్ల గత విద్యా సంవత్సరంలో 291 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 135 మంది వివిధ ఉద్యోగాలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించటానికి కృషి చేసిన అధ్యాపకులకు తమ టి.పి.ఒ. విభాగానికి ఆమె అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా..జి రాజ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం స్థాపించబడిన ఇటువంటి కంపెనీ తమ కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించటం గర్వకారణం అన్నారు. కోర్ బ్రాంచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 51 మందికి ఉపాధి అవకాశములు కల్పించడం అరుదు అని, యాజమాన్యం విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు కృషి చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా౹౹ఎ కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా౹౹ఎ జె. రవీంద్రబాబు, డా.. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, జి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# మూవీ,టీవీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా బోనకల్ వాసి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ మూవీ ,టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో బోనకల్ వాసి బానోతు శ్రీనివాస్ రాథోడ్ భారీ మెజారిటీ సాధించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. పృధ్వీ రాజ్ ప్యానల్ లో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీనివాస్ రాథోడ్ తన ప్రత్యర్థిపై 244 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. తన ప్రత్యర్థి డిపాజిట్ కోల్పోయారు. రాథోడ్ ను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. నటులు పృధ్వీరాజ్ మాట్లాడుతూ యూనియన్ కు రాథోడ్ చేసిన సేవల వల్లే భారీ మెజార్టీ లభించిందన్నారు. ఆనంతరం రాథోడ్ మాట్లాడుతూ యూనియన్ స్థాపించిన నాటి నుండి సభ్యులకు అందుబాటులో ఉంటూ ఈసీ మెంబర్ గా,వైస్ ప్రెసిడెంట్ గా సేవలందించానన్నారు. తన విజయానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బోనకల్ నుండి మాజీ జడ్పిటిసి బానోతు కొండ, మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్ ,మదన్, పవన్ ,ఈశ్వర్ శ్రీను,బాబు లు హైదరాబాద్ సారధి స్టూడియోకి వెళ్లి అభినందనలు తెలిపారు.

# విరివాడను అభినందించిన కమాండెంట్ రాములు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ఆదివారం జరిగిన రజక సంఘం ఎన్నికలలో ఘన విజయం సాధించిన విరివాడ నాగభూషణాన్ని15వ బెటాలియన్ కమాండెంట్ వెంకట్ రాములు అభినందించారు. రజక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాగభూషణం సోమవారం మర్యాదపూర్వకంగా బెటాలియన్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా భూషణాన్ని రాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణవరపు శ్రీనివాస్,మరికంటి సత్యనారాయణ,టోపి శ్రీను,యోగానందం, చింతల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి నడుద్దాం,హక్కులు సాధించుకుందాం సండ్ర

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న చలో నల్గొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం జరిగిన సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. ఈ మహొాన్నత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరగనున్న చలో నల్గొండ భారీ బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గ నుండి కార్లు, బస్సులు వెళ్ళనున్నాయని, రేపు ఉదయం 10 గంటలకు తల్లాడ నుండి తరలటం జరుగుతుందన్నారు.



# మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు రూ , 26000 వేతనాన్ని అందజేయాలి





**– ఏ ఐ టి యూ సీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు డిమాండ్**

కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (12) :చేయాలనికరపత్రాలతో ప్రచారం .గ్రామాల్లో ఫిబ్రవరి 16న , గ్రామీణ భారత్ బంద్ పై గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో , మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, కరపత్రాలతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్నా వంట ఏజెన్సీల కార్మికులకు కరపత్రాలతో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు రూ 26000 వేతనం ఇవ్వాలని, ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జ్ 30 రూపాయలు ఇవ్వాలని, కోడిగుడ్లు, ఉప్పు ,పప్పు ,సరుకులు అన్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని ,ఆరోగ్య భీమా, ప్రమాద బీమా , లాంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రతి నెల 5వ , తేదీ లోపు బిల్లులు వేతనాలు చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు . ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమ్మె నోటీసు కరపత్రములు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, విజయలక్ష్మి, మాలతి, చిట్టెమ్మ ,మారెమ్మ, పద్మ, రామ్ కుమారి, రమాదేవి, జ్యోతి, తదితరులు పాల్గొంటున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏన్కూరు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి గురుకులాల జేఏసీ, జి వి టి ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బోధన బోధనేతర సిబ్బంది ఆందోళన చేపట్టారు . గురుకులాల్లో కొత్త నియమాకాలు చేపట్టక ముందే, ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సంఘ నాయకులు వేమురాజు, స్వప్న, శ్రీనివాసరావు, అంజద్ పాషా, సునీల్, విజయ్ కుమారి, శారా స్వప్న, అనిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం** ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆద్వర్యంలో సోమవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు కుటుంబ వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ఓ అధికారులను ఆదేశించారు.



# మనస్థాపంతో హొంగార్డు ఆత్మహత్య



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** మండలం మనస్థాపంతో హొంగార్డు ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కారేపల్లి మండలం మాదారం డోలమైట్మైన్స్ లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం మాధారం టౌన్ షిప్‌లో నివాసం ఉంటున్న తిరునగరి నాగేశ్వరసూరి(52) డోలమైట్‌లో 11 ఏండ్లుగా హొంగార్డుగా పని చేస్తున్నాడు.ఆదివారం రాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఏడాది క్రితం కూమారుడు మహాదేవ్ బాపట్ల బీచ్ ప్రమాదంలో మృతి చెందాడు.అప్పటి నుండి నాగేశ్వరసూరి మానసికంగా కృంగి పోతున్నాడు.తన భార్య నాగమణి, ఇతర కుటుంబ సభ్యులతో పదే పదే జీవితంపై విరక్తి చెందుతున్నట్లు తెలిపేవాడు. భార్య నాగమణి ఖమ్మం జిల్లా కుసుమంచి కేజీబీవీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంది. నాగమణి కుసుమంచి కేజీబీవీకి విధులకు వెళ్లింది.ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో నాగేశ్వరసూరి లుంగీతో ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం భార్య నాగమణి ఫోన్ చేయగా నాగేశ్వరసూరి ఫోన్ ఎంతకి ఎత్తలేదు.దీంతో నాగమణి టౌన్‌షిప్‌లో తన కుమారుడి మిత్రుడైన లావుడ్యా సాయిరాంకు ఫోన్ చేసి ఇంటికి వెళ్ళి చూడమని చెప్పింది.సాయిరాంతో పాటు వాంకుడోత్ భీమ్లా అనే హొంగార్డు కలిసి నాగేశ్వరసూరి ఇంటికి వెళ్ళి తలుపు తట్టగా ఎంతకి తలుపు తీయలేదు.దీంతో కిటికి అద్దాలు పగలగొట్టి చూడగా ఉరివేసుకోని వేలాడుతూ కనిపించాడు. దీంతో వారు కుటుంబసభ్యులకు, పోలీసులకు కబురు చేశారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సంఘటన స్థలాన్ని సందర్శించి విచారించారు. మృతుని తండ్రి విశ్రాంత ఏఎస్సై శేషయ్య సూరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధించాలి.. ఎస్సై పుష్పాల

*జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్నాక్స్ వితరణ..*



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు,కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు.కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా సుమారు 40 రోజులకు సరిపడా స్నాక్స్ ను పర్సా పట్టాభి రామారావు,పదవ తరగతి పూర్వ విద్యార్థులు(89-90)కలిసి ఇరవైవేల రూపాయల ఖరీదు గల స్నాక్స్ ను సోమవారం ఎస్సై రామారావు చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించగలరని అన్నారు.ఈ పరీక్షల సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు విద్యార్థులకు చేస్తున్న సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలకు నిరంతరం సేవలందిస్తున్న పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావుకి కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నజీర్,కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా నమోదు వివరాలు చేపట్టాలి

***15 తేదీ నాటికి పూర్తి చేసేందుకు కార్యచరణ***

***విద్యుత్ సంస్థ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు***



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి వివరాలు నమోదు కార్యక్రమం ను శర వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు విద్యుత్ సంస్థ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో వివరాల నమోదు కార్యక్రమం ను సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన పనులలో భాగంగా విద్యుత్ సంస్థ అధికారులు,సిబ్బంది వివరాలు నమోదు కార్యక్రమంలో ఉన్నారని తెలిపారు. యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరూ కష్టపడుతున్నారని అన్నారు.ఖమ్మం డివిజన్ లో ఇప్పటి వరకు 51 వేల మంది వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ నెల 15 లోపు వంద శాతం పూర్తి చేయాలని కార్యచరణ చేసినట్లు తెలిపారు. ఈ నెల 15 లోపు 100% పూర్తి చేయాలని కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు ఫోన్ నెంబర్లను అందించాలని కోరారు.సొంత ఇల్లు లేకున్నా అద్దె ఇంట్లో ఉన్న వారు కూడా ఈ పథకంలో అర్హులే అన్నారు.పథకం పొందేందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు. ఆయన వెంట నెలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ.కే. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమరాజు వారి నిశ్చితార్థ వేడుకలు

**హాజరైన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు పద్మజ దంపతుల కుమారుడు సోమరాజు పవన్ కుమార్ నిశ్చితార్థ వేడుకలు విజయవాడలో ఆదివార ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే నూతన వధూవరులు పవన్ కుమార్, పల్లవిలను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాద్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ శక్తుల విధానాల ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల 16న జరుగుతున్న బేస్ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. విఎం బంజర్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం భవన నిర్మాణరంగం సంఘం నాయకులు అంబోజు శ్రీనివాసరావు అలియాస్ బుడ్డయ్య, దొంతు మాధవ అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కార్మిక సమస్యలు పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పటిష్టం చేయాల్సిన పాలకులు వారికి కేటాయించిన నిధులను పక్కదారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పెండింగ్లో ఉన్న వెల్ఫేర్ల దరఖాస్తులను తక్షణమే పరిష్కారం చేయాలని, భవన నిర్మాణ కార్మికులకి 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు చీపి వెంకటేశ్వరరావు, వాడపల్లి వెంకటకృష్ణ, ,భూలక్ష్మి, విమల, రాణి, ఎస్కే సైదులు, రవి, శివ, కృష్ణ,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజల అవస్థలు

**మధిర ప్రజావాణిలో కలెక్టర్ గౌతమ్ కి వినతి**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్, చింతకాని, కొణిజర్ల మండలాల్లోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు, వికలాంగులు అవస్థలు పడుతున్నారని బోనకల్ మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు సోమవారం మధిరలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ విపీ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఖమ్మం నుండి కొణిజర్ల మీదుగా బోనకల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందించారు. గతంలో ఈ ప్రధాన రహదారి గుండా బస్సు సౌకర్యం వుండేదని కోవిడ్ మహమ్మారి సమయంలో ఖమ్మం నుండి కొణిజర్ల మీదుగా బోనకల్ కు వచ్చే బస్సు సర్వీసును ఖమ్మం డిపో అధికారులు నిలిపివేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పటి నుండి ఆయా మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన ప్రయాణికులు, విద్యార్థులు, వికలాంగులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని కలెక్టర్ గౌతమ్ కి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ గౌతమ్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీరభద్రం, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఏడునూతల లక్ష్మణరావు, కోట కాటయ్య పొన్నం రాంబాబు కళ్యాణపు శ్రీనివాసరావు, కళ్యాణపు బుచ్చయ్య, మంద సత్యానందం, తమ్మారపు లక్ష్మణ్, షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

-బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్
-కరకగూడెం ఏజెన్సీ ఏరియాలో బిజెపి గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం





కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని క్షేత్రస్థాయిలో ప్రజలు కోరుకుంటున్నారని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గావ్ ఛలో అభియాన్ (పల్లెనిద్ర) కార్యక్రమంలో భాగంగా ఏజెన్సీ ఏరియా పినపాక నియోజకవర్గ కరకగూడెం మండలం అనంతరం గ్రామంలో మండల అధ్యక్షులు గంగినపిల్లి నాగేశ్వరరావు స్వగృహంలో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నుండి సోమవారం వరకు 24 గంటలు వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ముందుగా 32వ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశము నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన అనంతరం రాత్రి నాగేశ్వరావు ఇంట్లో బస చేశారు. సోమవారం మార్నింగ్ వాక్ లో రైతులను, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. స్థానిక గ్రామ పెద్దలను కలుసుకున్నారు. డ్వాక్రా మహిళలు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ముద్ర యోజన, వంటి కేంద్రప్రభుత్వ పథకాల అబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పట్ల అవగాహన కల్పించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విజయాలను వారికి తెలియజేశారు అనంతరం కూనవరం గ్రామంలోని పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య ను శాలువతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన పాత్రికే మిత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని,



మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని క్షేత్రస్థాయిలో పర్యటన సందర్భంగా అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన కనిపించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్ పున్నం బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీ రామ చంద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ, దంతులూరి రామచంద్రరాజు, పినపాక మండల అధ్యక్షులు దూలిపూడి శివ ప్రసాద్, గోగు అనిల్, పాయం లక్ష్మీనారాయణ,రాజు, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడటానికి విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు

-ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) - జిల్లాలో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు,జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని ఏక భుక్త దీక్ష చేపట్టిన ఉపాధ్యాయుడు పాషా



ఆళ్ళపల్లి సూర్య(మేజర్‌న్యూస్) - మండల పరిదోలోని మర్కోడు పంచాయితీ జాకారం గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమూద్ పాషా ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 21 రోజులపాటు ఒంటిపూటే భోజనం చేస్తూ వినూత్న రీతిలో దీక్ష చేపట్టినట్టు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మహమూద్ పాషా మాట్లాడుతూ,,ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాలు చేస్తున్న, ఉపాధ్యాయులందరూ రోజు రోజుకు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారన్నారు. 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్క కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి వెంటనే (ఓ పి ఎస్ )ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలన్నారు.పెళ్లి చేసుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వరుడైతే ఎగిరి గంతేసి పిల్లనిచ్చే పరిస్థితి నుంచి, ప్రభుత్వ ఉద్యోగం అయినా ఓల్డ్ పెన్షన్ స్కీం పరిధిలోకి రాని ఉద్యోగి అయితే పిల్లనివ్వడానికి కూడా ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు,ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగం మేడిపండు అన్న చందంగా ఉందని ప్రభుత్వ ఉద్యోగం చేస్తు ప్రస్తుతం దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రతి నిరుద్యోగికి ఒక కలని, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ ఉద్యోగం కంటే ప్రైవేటు ఉద్యోగాలే నయం అన్న చందంగా రోజులు మారాయన్నారు.

# బహుళ అంతస్థుల నిర్మాణాలపై చర్యలు ఏవి..!!??

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న పంచాయితీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా డిఆర్ఓ రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ చుంచుపల్లి మండల పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారి పరోక్ష సహకారంతో విద్యానగర్ పంచాయితీలో బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు ఆర్థిక,రాజకీయ అండదండలతో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా,పంచాయితీ రాజ్ చట్టాలకు వ్యతిరేకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నా జిల్లా పంచాయితీ అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరని ఇది సరైంది కాదన్నారు.ఇప్పటివరకు ఎన్ని బహుళ అంతస్థుల నిర్మాణాలకు నోటీసులు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.నోటీసులు ఇచ్చి ఫోటోలు దిగి పేపర్లకు ఫోటోలు ఇచ్చి చేతులు దుల్పుకుంటున్నారని,తర్వాత యదావిధంగా నిర్మాణాలు కొనసాగిస్తూన్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్, జెట్టి ఆనందరావు, వంశీ, సందెల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీలు భర్తీ చేయాలి

-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి రెగ్యులర్ పోస్టులు రావడం మూలంగా ఖాళీలు ఏర్పడ్డాయని తక్షణమే స్టాఫ్ నర్స్ పోస్టులతో పాటు ఇతర ఖాళీలను భర్తీ చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కోరం సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ ఏఎన్ఎం గా పనిచేస్తున్న సిబ్బంది రెగ్యులర్ పోస్ట్ రావటంతో బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లారని వీటితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని ఖాళీలు ఉన్నాయని తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. మారుమూల ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, రెగ్యులర్ సిబ్బంది నీ నియమించాలని కోరారు. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గుండాల మండలం తో పాటు వివిధ ప్రాంతాల ప్రజలు ఆధారపడి ఉన్నారని వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం కల్పించుకొని ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. అదనపు వైద్యాధికారిని నియమించటంతో పాటు మహిళా డాక్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో మంజూరైన పోస్టుమార్టం సెంటర్ ను ప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో వీసం కృష్ణ, యాసారపు వెంకన్న, ఎస్కే అస్గర్, మానాల ఉపేందర్, పరిశిక రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న జరిగే సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



**– సీఐటియు నేత అబ్దుల్ నబీ**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఫిబ్రవరి16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధువును పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ వెంకన్న కు సమ్మె నోటీసు ను అందజేశారు.హాస్పిటల్ లో పనిచేసే శానిటేషన్ కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, ఇతర ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేసేటువంటి సిబ్బంది సమ్మె నోటీసు ఇచ్చినవారిలో ఉన్నారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, 29 కార్మిక చట్టాల స్థానం లోనాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని అన్నారు.రైతుల కొత్త చట్టాలు రద్దు చేస్తాం అని చెప్పి జాతికి క్షమాపణలు చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఆ చట్టాలను రద్దు చేయలేదని, అధిక ధరలను అదుపు చేయడం లేదని కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అందుకే కార్మికులు,కర్షకులు,యావన్మంది ప్రజలు రేపు ఫిబ్రవరి16న దేశవ్యాప్తసమ్మె, గ్రామీణ బంద్ లో పాల్గొని సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో బల్లెం సుజాత, పూనెం లక్ష్మీ, గొగ్గెల వెంకటమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడిగా అర్వపల్లి రాధాకృష్ణ ఎన్నిక.

ఇల్లందుటౌన్, సూర్య( మేజర్‌న్యూస్) – ఇల్లందులో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం మార్గదర్శిని హై స్కూల్ కు డైరెక్టర్ , ప్రిన్సిపాల్ గాను పనిచేస్తు సౌమ్యుడుగా పేరుపొందిన అర్వపల్లి రాధాకృష్ణ ను ఇల్లందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ,మాజీ పట్టణ అధ్యక్షుడు పాబోలు మణి కిరణ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశంతో పాటుగా పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఇరువురు పోటీకి సిద్దంగా ఉన్నప్పటికీ ఐక్యంగా అర్వపల్లి రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యుల సహకారంతో పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ప్రతి సభ్యునికి అందుబాటులో ఉంటానన్నారు. కాగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనకు ఆర్యవైశ్య సంఘం జిల్లా,రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల శ్రమ వృధా కానీయకండి

**– బుగ్గ వాగులో చెత్తను, ప్లాస్టిక్ బాటిల్లను వేయకండి.**

**– పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసిన మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి.**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, దయచేసి వాళ్ళ కష్టాన్ని వృధా చేయొద్దని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలు తమ బాధ్యత గా తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి స్వచ్ఛ ఆటోలనే చెత్తను వేయాలని కోరారు. చెత్తను ప్లాస్టిక్ బాటిల్లను కవర్లను బుగ్గ వాగులో వేయడం వల్ల మొత్తం జామై దుర్వాసన వస్తుందని తెలిపారు. కాలువలో దిగి ఆ చెత్తను తీయడంలో మున్సిపల్ కార్మికులు ఎంత శ్రమించాలో ఆలోచించాలని కోరారు. బుగ్గ వాగులోకి చెత్త, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్ వెళ్లకుండా ఫెన్సింగ్‌లు సోమవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ మేనేజర్ అంకు షావలి, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సి హెచ్ శ్రీను, జవాన్లు అంజద్, ప్రకాష్, కళ్యాణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మహాసభలను జయప్రదం చేయండి

**–నిమ్మల రాంబాబు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – భారత దేశంలో భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడుతున్న. సిపిఐ ఎంఎల్ –ప్రజాపంథా , పిసిసి సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్)ఆర్ ఐ) 3 విప్లవ పార్టీలు ఏకమై సిపిఐ ఎంఎల్ – మాస్ లైన్ ( ప్రజాపంథా) పార్టీగా ఏర్పడిన సందర్భంగా 2024 మార్చి 3,4,5.వ తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో వేలాది మందితో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ముద్రించిన పోస్టర్ల ను పాల్వంచ పట్టణ పరిధిలోని. ప్రశాంత్ నగర్ కాలనీ, అల్లూరి సెంటర్ ,నటరాజ్ సెంటర్, కరెంట్ ఆఫీస్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, శ్రీనివాస కాలనీ, కుంటి నాగులగూడెం తదితర ప్రాంతాలలో అంటించి, కరపత్రాలను పంచి ప్రసారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి పూణెం రమేష్, మండల నాయకుడు తాటి నాగరాజు, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**– జిల్లా అదనపుకలెక్టర్ పి రాంబాబు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపుకలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి- సిపిఎం గ్రామ కార్యదర్శి.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో మల్టీ పర్పస్ వర్కర్స్ గా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ మల్లెలమడుగు గ్రామ శాఖ కార్యదర్శి దండి రాములు అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వారి జీవితాలకు ఎటువంటి ఆధారం లేని నిరుపేద కుటుంబాలు పంచాయతీ వారు ఇచ్చే దినసరి కూలీలతోనే వారి కుటుంబం నడుస్తుందని. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకొనివెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు.

## ప్రి లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఈ నెల 17వ తేదీ శనివారం ప్రి –లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగ పెండింగ్ లో ఉన్న రాజీపడదగిన క్రిమినల్ కేసులు, ఇ– పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు, టెలిఫోన్ కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు.

# లలితాపురం గ్రామంలో ఇసుక లారీ దగ్ధం

ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు – ఖమ్మం జాతీయ రహదారి లలితాపురం గ్రామం లో సోమవారం శార్ట్ సర్క్యూట్ జరిగి ఇసుక లారీ దగ్ధమైంది. మంటలను పసిగట్టిన డ్రైవర్,క్లీనర్ దూకి ప్రాణాలను రక్షించు కున్నారని, చుట్టూ ప్రక్కల వాళ్లు ఇండ్ల నుండి బక్కెట్లతో నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చినట్లు అక్కడి వాళ్లు తెలిపారు. ప్రధాన రహదారి పై ఘటన జరగడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించి పోయింది. సమాచారం తెలుసుకున్న పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



# ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్న రైతు ప్రదాత అంకత ఉమా మహేశ్వరరావు

**-జార్జ్ బుష్‌కు గుమ్మడి కాయ ఇచ్చిన రోజులను గుర్తు చేసుకున్న శాస్త్ర వేత్తలు**

**-మండలానికి మరోసారి గుర్తింపు.**





దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) – రైతే రాజు.. రైతు దేశానికి వెన్నుముక.. అనే పదాలకు వన్నెతెచ్చిన పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు మరోమారు ఉత్తమ రైతుగా అవార్డునందుకొని ఈ ప్రాంత రైతులు,ప్రజలు గర్వపడేలా జన్మభూమికే వన్నె తెచ్చారు. పామాయిల్ రైతులకు అధిక దిగుబడులను సాధించడానికి మెళుకువలను నేర్పడంలోనే కాక రైతాంగం శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవలు అమోఘం. నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి, దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణనికి రైతు సంఘం నాయకుడిగా ఆయన అందించిన సహాయ సహకారాలు నేడు పామాయిల్ రైతుల కుటుంబాలలో ఆనందాలు వెదజల్లుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం సూర్యాపేట జిల్లా గద్దె పల్లి గ్రామంలో సేంద్రీయ పదార్థాలతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులను సాధించిన సందర్భంగా రైతు ప్రధాత అంకత ఉమామహేశ్వరరావుకు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో ఉత్తమ రైతు అవార్డును, జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని, ఢిల్లీ హార్టికల్చర్ డైరెక్టర్లు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డైరెక్టర్ గుప్తా మాట్లాడుతూ రకరకాల ఎరువులతో వ్యవసాయం కూడా కల్తీ జరుగుతున్న నేపథ్యంలో సేంద్రీయ పదార్థాలతో ఎరువులను తయారు చేసి పామాయిల్ పంటలు అధిక దిగుబడులను సాధించిన రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు పలువురు రైతులుకు ఆదర్శం అని అన్నారు. ఈ దిశలోనే రైతులందరూ సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పంట దిగుబడులను పెంచుకోవాలని కోరారు. అంతేకాకుండా 2006వ సంవత్సరంలో అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ కు 32 కేజీల గుమ్మడికాయను బహుమతిగా ఇచ్చి భారతదేశ రైతాంగాన్ని దేశ విదేశాల చాటిచెప్పిన మహా రైతు నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు అని అన్నారు. 2007 సంవత్సరంలో ఉత్తమ రైతుగా అప్పటి జిల్లా ఖమ్మం కలెక్టర్ శశి భూషణ్ కుమార్‌చే అవార్డును అందుకొని రైతుల పాలిట మట్టిలో మాణిక్యంగా పేరును గడించారన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ద్వారా పామాయిల్ పంటలో అవగాహన కోసం ఈ ప్రాంతం నుండి స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే అంకత ఉమామహేశ్వరరావును మలేషియాకు పంపి పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచేలా చేసిందని కొనియాడారు. 2022 సంవత్సరంలో హైదరాబాదులోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఉత్తమ సేంద్రియ రైతుగా వ్యవసాయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్ వారి ఆధ్వర్యంలో అవార్డును అందుకున్నారని గుర్తు చేసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు ప్రధాత అంకత ఉమామహేశ్వరరావు దంపతుల ను కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శివ, జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ నారాయణమ్మ, తదితర రైతులు,పాల్గొన్నారు.

## వైభవంగా భక్త రామదాసు జయంతి ఉత్సవాలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం భక్త రామదాసు జయంతి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త రామదాసు 391 జయంతిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న రామదాసు విగ్రహానికి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించి అర్చకులు నూతన వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భద్రాచలం రామాలయ నిర్మాణానికి విశేష కృషి చేసి తన జీవితం మొత్తాన్ని సీతారాముల సేవకు అంకితం చేసిన పరమ భక్తుడు శ్రీ భక్త రామదాసు అని ,ఆయన జయంతి ఉత్సవాలను హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ఆదేశానుసారం ప్రతి ఏడాది ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు చిల్లపల్లి వెంకటేశ్వరరావు, బొంకురి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే గ్రామీణ భారత్ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎంబి.నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బూర్గంపహాడ్ మండల కమిటీ మద్ధతుతో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు కార్పొరేట్ మతతత్వ విధానాలను అనుసరిస్తుండటంతో సామాన్యులు బతికే పరిస్థితిలేదన్నారు. పారిశ్రామిక ఫ్యాక్టరీలన్నీ అంబానీ, ఆదానీలకు కట్టబెడుతూ ప్రజల్లో కులాల, మతాలతో చిచ్చుపెడుతున్న మోడీ ప్రభుత్వం దేవుళ్ల పేరుతో ప్రజలకు విడదీసి రెచ్చగొడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్నివర్గాల కార్మికులు ఈ సమ్మెను జయప్రదం చేసేందుకు ఉద్యమించాలని, మోడీ ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, ఖచ్చితంగా గద్దె దించాలని పిలుపునిచ్చారు. 39 కార్మిక చట్టాల హక్కులు ఉంటే వాటిని రద్దుచేసి నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా చేయాలనే విధానం తెచ్చిందని, 8 గంటల పనిదినాలను 12 గంటలకు మారుస్తున్న కేంద్రం ఆగడాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్యామల, అజయ్కుమార్, భయ్యా రాము, పాపినేని సరోజని, కనకం వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, బర్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా నాగ హారతి కార్యక్రమాలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని మర్రిగూడెం పంచాయతీ రామకృష్ణాపురం గ్రామస్తులు బన్నె రాంబాబు- కమల దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.

## శివాలయానికి రూ. లక్ష వితరణ

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో కొలువైన శ్రీశ్రీశ్రీగంగా పార్వతి సమేత శివాలయానికి మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికిచెందిన దాత భూక్యా బాల్య, జామిరి దంపతుల కుమారుడు మోహనరావు, పద్మ దంపతులు రూ.1,00016లు వితరణగా అందజేశారు. ఈ నగదును ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే శ్రీలక్ష్మిగణపతి హెూమం, స్వామివారి కల్యాణమహెూత్సవానికి సంబంధించి ఆలయకమిటీ బాధ్యులకు అందజేశారు.



## ఎంపిడిఓకు పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపిడిఓ శ్రీనివాసరావుకు సోమవారం సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కానీ ఈఎస్ఐ పిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారెంటీల పథకంలో గ్రామపంచాయతీ కార్మికులకు తొలి ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం సమ్మె విజయవంతానికై కార్మికుల నుండి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సింహారవు, అప్పన్న, నందు, వెంకన్న, సరసారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘన సన్మానం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అన్నపురెడ్డిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లాకి వెళుతున్న డి అన్నపూర్ణను సోమవారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్ ఎంపీడీవో కు సెలవా కప్పి, శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిని కలిసిన మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మెగాస్టార్ చిరంజీవి ని న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఖాసిం మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి కి భారతరత్న అవార్డు కూడా రావాలని ఆకాక్షించారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం వీగేనా....

**- బిఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య అధిపత్య పోరు**
**- రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానాన్ని భేఖాతార్ చేసిన కౌన్సిలర్లు**
**- ఈ నెల 19న అవిశ్వాస తీర్మాన సమావేశం**
**- ఏం జరుగుతుందో అర్థం కాక తలలు పట్టుకుంటున్న కౌన్సిలర్లు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం... అన్న చందంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంపై గందరగోళంలో పడిన కౌన్సిలర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటి చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి గత నాలుగేళ్ళుగా కౌన్సిలర్ల సూచనలను భేఖాతార్ చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు చైర్‌పర్సన్‌కు అవిశ్వాస తీర్మానానికి 22 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన లేఖను అందించారు. దీనిపై సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈ నెల 19వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం చైర్‌పర్సన్‌గా ఉన్న సీతాలక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనప్పటికి అదేపార్టీకి చెందిన కౌన్సిలర్లతో పాటు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ నుండి ఐదుగురు కౌన్సిలర్లు బిఆర్ఎస్‌లోకి చేరారు. మున్సిపాలిటీలో 36 మంది ఎన్నికైన కౌన్సిలర్లు ఉండగా మరో నలుగురు కో-ఆప్షన్ సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు కొత్తగూడెం నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన సిపిఐ పార్టీకి చెందిన కూనంనేని సాంబశివరావు కూడా ఇదే మున్సిపాలిటీలో మెంబర్‌గా తన పేరును నమోదు చేసుకోవడం జరిగింది. కాగా చైర్‌పర్సన్ సీతాలక్ష్మి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ 36వ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీవల్లితో పాటు మరికొంతమంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేవపెట్టాలని కోరుతూ లేఖను అందించారు. అయితే 22 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసినప్పటికి మరో ఐదుగురు తనకు మద్దతు పలుకుతున్నారని చైర్‌పర్సన్ పదవీకోసం పోటీ పడుతున్న భీమా శ్రీవల్లి వర్గీయులు ప్రచారం చేసుకుంటున్నారు. వాస్తవాలు ఎలా ఉన్నప్పటికి టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల మధ్య ఏర్పడిన అంతర్గత విభేదాలతో ఈ అవిశ్వాస తీర్మానానికి దారి తీసిందన్న వ్యాఖ్యనాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో పాటు పార్టీ అధినాయకులు, మాజీ మంత్రులు టి.హరీష్‌రావు, కెటిఆర్‌ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సదరు పరిస్థితిని పరిశీలించి ఇరువర్గాలకు సద్ది చెప్పేందుకు ప్రయత్నం చేస్తామని హామీ కూడా ఇచ్చారు. ఈ మేరకు ఈ నెల 10వ తేదీన బిఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు పార్టీలో చేరిన ఐదుగురు సిపిఐ కౌన్సిలర్లను హైద్రాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి రావల్సిందిగా చరవాణి ద్వారా సమాచారం అందించారు. అయినప్పటికి సీతాలక్ష్మి మాత్రం హైద్రాబాద్ బిఆర్ఎస్ కార్యాలయానికి చేరుకోగా మిగతా కౌన్సిలర్లు ఎవరు కూడా అట్టి సమావేశమునకు హాజరు కాలేదు. పరిస్థితిని గమనించిన ఇరువర్గాలు కౌన్సిలర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. చైర్‌పర్సన్ పదవికి పోటీ పడుతున్న భీమా శ్రీవల్లి భర్త భీమ శ్రీధర్ తన సతీమణిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకుంటే లక్షల్లో డబ్బులు ఇస్తామంటూ కౌన్సిలర్లకు ఆశ చూపుతున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది. అలాగే సమావేశం రోజున గైర్హజరైతే సదరు కౌన్సిలర్లకు కూడా డబ్బు ఇస్తామంటూ సీతాలక్ష్మి వర్గీయులు ఆశ చూపుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ నెల 19న జరిగే మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో 22 మంది కౌన్సిలర్లు అందించిన అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా... లేదా... అన్నది వేచి చూడాల్సిందే.

# సమ్మక్క సారక్క జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** జెండాల తండా గ్రామంలో వెలసిన పాలమాడుగు సమ్మక్క సారక్క జాతర గోడ పత్రిక ఆలయ కమిటి సభ్యులు పూజారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ నాయకులు కోరం సురేందర్ , గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాతీరాం నాయక్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21, 22, 23, 24 వ తేదీలలో జాతర అంగరంగ వైభవంగా జరుగుతున్నదని టేకులపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్యలలో అమ్మ వారి పూజా కార్యక్రమంలో పాల్గొని జాతరని విజయవంతం చేయాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు .ఈ కార్యక్రమంలో బిల్లుడు తండా ఎంపీటీసీ భూక్యా శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా గల్క, దల్సింగ్ నాయక్ జగ్యా, కిషన్, భోజ్య, రవి, రాంబాబు, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించిన ఎంపిఓ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక మండలంలో ఉన్న వలస ఆదివాసి గ్రామంలో ఉన్న సమస్యలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ సుందరయ్య నగర్ వలస ఆదివాసి గ్రామంలో ఆయన స్థానిక సెక్రటరీ తో కలిసి సమస్యలు పరిష్కరించారు. అక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో వెంటనే అక్కడ గల బోరుకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించడమే కాక, స్వయంగా దగ్గర ఉండి కొత్త మోటర్ తెప్పించి నీరు అందించే ప్రయత్నం చేశారు. మీరు కొంచెం బురదగా రావడంతో చేరుకునే వరకు బురద నీటిని బయటికి పంపి స్వచ్ఛమైన నీటిని మాత్రమే ఇంటింటికి పంపే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ఆ గ్రామంలో గల సమస్యలను అడిగి ఆయన స్వయంగా తెలుసుకున్నారు. అక్కడ గల అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. దుగినేపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్య తో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడంతో ఆదివారం సమస్య తెలుసుకున్న ఆయన సోమవారం స్వయంగా వెళ్లి జెసిబి సహాయంతో బురదనీరు లేకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. పక్కనే గల లో లెవెల్ కల్వర్టుకు సైతం పాక్షికంగా రిపేరు పనులు చేపట్టారు. అనంతరం అక్కడ గల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు గాని సెక్రటరీలకు గాని తెలియజేయాలని కోరారు. తన పరిధిలో తీర్చగలిగే సమస్య అయితే వెంటనే పరిష్కరిస్తానని ఆయన గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం పాత రెడ్డిపాలెం, సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలలో పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్రటరీలు నాగిని, అనూష, కృష్ణమూర్తి, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమరిస్తే చర్యలు

## - ఎస్ఐ శ్రీకాంత్



అశ్వారావుపేట సూర్య,(మేజర్‌న్యూస్) - అశ్వారావుపేట మండలంలో అడవి జంతువులను వేటాడటానికి కరెంట్ తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే వారిని ఉపేక్షించేది లేదని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు షాక్ నకు గురై ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. మండలంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారంఅందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బదిలీ ఎంపీడీవోకు ఘన సత్కారం



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)- మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా పనిచేసి అందరి మనన్నలు పొందిన వివేక్రామ్ను మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సోమవారం సాయంత్రం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పీటీసీ కామిరెడ్డి ఎ శ్రీలత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రెండున్నర సంవత్సరాల పాటు మంచి అధికారిగా వివేక్రామ్ గుర్తింపు తెచ్చుకున్నారని, ఆయన చేసిన సేవలకు ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి విశేష మన్ననలు పొందారన్నారు. కరోనా, వరదల సమయంలో ఆయన చేసిన సేవలను ఈ ప్రాంత ప్రజలు మరువలేరన్నారు. బదిలీలు అధికారులకు సహజమని, ఎక్కడకు బదిలీ అయినా ఆయన ప్రజలకు చేసిన సేవలు గుర్తుంటాయన్నారు. అధికారిగా కాకుండా ఆత్మీయత కలిగిన వ్యక్తిగా అందరితో కలిసిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్ శర్మ, యూడీసీ రఘు, సూపరింటెండెంట్ రవి, విజయలక్ష్మి, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరావు, అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# విద్య రంగానికి మొండిచేయి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం బాధాకరమని పిడియస్‌యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. టేకులపల్లిలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి 7.75 శాతం బడ్జెట్ కేటాయించడం అంటే అక్షరాల రూ 21 వేల కోట్లను మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను విద్యారంగంపై రేవంత్ రెడ్డి సర్కార్ కూడా చేస్తుందని అన్నారు. గురుకులాలకు ఇచ్చిన నిధులు, విద్యపై వేచించిన నిధులు చాలీచాలనంతగా కేటాయించి విద్యారంగ సమస్యలపై మాట్లాడకుండా ఉండడం సిగ్గుచేటని, ఇప్పటికి కూడా సరైన వసతులు లేక సొంత భవనాలు లేక విద్యార్థులు, విద్యావ్యవస్థ సమస్యల నిలయంగా ఉందని, వాటిని పట్టించుకోకుండా బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించడానితీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయకముందే ప్రభుత్వము మరో మారు బడ్జెట్ని సమీక్షించుకొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, విద్యాశాఖ మంత్రిని తొందర్లో నియమించి ప్రభుత్వం విద్యార్థుల పక్షాన తమ విధివిధానాలను తెలియజేసుకోవాలని కోరారు.

## పోలంపల్లి గ్రామంలో వరిగడ్డి వామి దగ్ధంసింగరేణి



**సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12) :** ప్రమాదావశాత్తు వరిగడ్డి వామి దగ్ధం అయిన ఘటన కారేపల్లి మండలం పోలంపల్లిలో సోమవారం చోటుతచేసుకుంది. పోలంపల్లికి చెందిన భూక్యా భద్రు రెండు ఎకరాల వరిగడ్డిని ఇంటి పక్కనే నిల్వ చేసుకున్నాడు. ఈక్రమంలో సోమవారం వరి గడ్డి వామి నుండి మంటలు వస్తుండటంతో గ్రామస్తులు మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ ఫైర్ ఇంజన్‌కు కబురు చేశారు.ఫైర్ ఇంజన్ మంటలను మన అదుపులోకి తెచ్చింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈప్రమాదంలో 40 వేల విలువైన గడ్డి దగ్ధం అయినట్లు బాధిత రైతు భద్రు తెలిపాడు.ప్రమాద స్థలాన్ని కార్యదర్శి వీ.కుమార్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు దారావత్ భద్రునాయక్ పరిశీలించారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదానికి ప్రచారం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12)కార్మిక, కర్షక, రైతు సమస్యలపై ఈనెల 16న జరిగే సార్వత్రిక సమ్మె భారత్ గ్రామీణ బంద్ విజయవంతంకు సోమవారం సీఐటీయు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారేపల్లిలోని బిల్డింగ్ వర్కర్స్ ను కలిసి బీజేపీ విధానాలతో అసంఘటిత రంగం, సంఘటిత సంఘ కార్మికులకు జరుగుతున్న నష్టాలను సీఐటీయు మండల కార్యదర్శి కే.నరేంద్ర వివరించారు.కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో నీరుకార్చి గ్రామీణ కూలీలకు పనులు లేకుండా చేయాలని చూస్తుందని దీనిపై ప్రతి ఒక్కరు స్పందించి సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు శనగ రాంబాబు,లక్ష్మన్,రాములు, శ్రీరాములు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు 391 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన

### జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల అంజని



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నా య కు లు జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో భక్త రామదాసు 391వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు అంజని మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి భద్రాచలం లో రాముని కి ఆలయం నిర్మించిన గొప్ప భక్తుడు రామదాసు అన్నారు.రామదాసు కీర్తనలు ప్రపంచం నలుమూలల వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు.మహానుభావుడు భక్త రామదాసు నేలకొండపల్లి జన్మించడం ప్రజలు చేసుకున్న అదృష్టం అని ఆంజనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో చింతల వెంకటేష్,కైలాసపు గోపి,సోమనబోయిన సాయి నవీన్,గొలుసు పవన్,అనంతు మనోజ్, తోట ధనుష్ ,కాసాని శ్రీధర్,పల్లపు రంగ,రాచకొండ అయ్యప్ప, మోహన్,కార్తీక్,మామిడి శీను గుండెపొంగు శీను ,కొండా సైదులు,పగిడికత్తుల నాగేశ్వరరావు,కుక్కల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ నీకిది తగునా ?

**అసెంబ్లీ సాక్షిగా సీఎం రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారు**

**కేసీఆర్ ప్రజల హక్కులు కాపాడారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించింది**

**అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ కు అధికారం**

**సీఎం రేవంత్ ఆరోపణలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఖండన**



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.రేవంత్ ఆరోపణలను నామ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.పార్లమెంట్లో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు సమాధానం పేర్కొంటూ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన చెప్పినవి కేవలం తాత్కాలిక కేటాయింపుల ఒప్పందం మాత్రమేనని, శాశ్వతంగా తెలంగాణ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన గుర్తించాలన్నారు. ఆ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు నా పేరు పేర్కొంటూ... ఈ విధమైన ఆరోపణలు చేయడం సీఎం. రేవంత్” కు తగదన్నారు.. తెలంగాణను పోరాడి తెచ్చుకున్నదే సాగు నీళ్ల కోసం... కేసీఆర్ ఎప్పుడూ తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడలేదు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కృష్ణా జలాలను కెఆర్ఎంబీకి అప్పజెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద తెలంగాణలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హయాంలోనే నీళ్ల హక్కులు కృష్ణార్పణ%శీ% అయ్యాయని చెప్పారు. జనవరి 17న జరిగిన కేంద్ర ప్రభుత్వ సమావేశంలో ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రం పరిధిలోకి అంగీకరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీవ్ర తప్పిదం చేసిందన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల నిర్వహణ హక్కులు అప్పజెప్పడం తెలంగాణ జీవన్మరణ సమస్యకు దారితీస్తుందన్నారు. శాశ్వతంగా నీటి హక్కులను తేల్చిచెప్పాలని, తెలంగాణ నీటి వాటాను తేల్చిచెప్పేవరకు విశ్రమించమని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత మూలంగా ప్రాజెక్టుల నిర్వహణ కేంద్రం పరిధిలోకి వెళ్లిపోయిందన్నారు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనే విషయంలో ప్రతిపక్షానికి కనీసం చెప్పలేదని అన్నారు. తెలంగాణ హక్కు తేలే వరకు ఉద్యమాన్ని వదిలిపెట్టమని, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల లోపే అనాలోచితంగా తెలంగాణ శాశ్వత ప్రయోజనాలకు దెబ్బకొట్టిందన్నారు. నీళ్ల హక్కులు కాపాడమంటే కేసీఆర్ ను విమర్శి%శీ% చడం పనిగా పెట్టుకున్నారని అన్నారు.గతంలో జరిగిన అనేక కేంద్ర ప్రభుత్వ, కేఆర్ఎంబీ సమావేశాల్లో ఎప్పుడూ కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీ పరిధిలోకి తేవడానికి అంగీకరించలేదని స్పష్టం చేశారు.ఇటీవలి సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీకరించినట్లు మినిట్స్ లో స్పష్టంగా పేర్కొన్నారని నామ నాగేశ్వరరావు అన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయులు పార్థసారధి రాజు మృతి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** విద్యావేత్త విశ్రాంత ఉపాధ్యాయులు ప్రత్తిగుడుపు పార్థసారధి రాజు(87)అనారోగ్యంతో చెన్నై లో ఆదివారం మృతి చెందారు.వీరికి సంతానం నలుగురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.చిన్న కుమార్తె మాధవి బ్యాంకు అధికారిణిగా చెన్నైలో పని చేస్తు ఉండడంతో ,ఆమెకు సహాయంగా గత ఇరవై ఏళ్ళుగా చెన్నై లోనే ఉంటున్నారు.ఉపాధ్యాయునిగా విద్యారంగంలో అత్యంత సమర్ధుడిగా పార్థసారధి రాజు పేరు తెచ్చుకున్నారు.వేంసూరు, సత్తుపల్లి,దమ్మపేట మండలాలలోని అనేక పాఠశాలలలో ఆయన పనిచేశారు.ప్రధానోపాధ్యాయునిగా 1990 లో పదోన్నతి పొంది సదాశివునిపాలెం ఉన్నత పాఠశాలలో చేరి అక్కడే 1995 లో ఉద్యోగ విరమణ చేశారు.

### విశ్రాంత ఉద్యోగి రాములు మృతి

మండల పరిదిలోని కిష్టారం గ్రామానికి చెందిన నాల్గవ తరగతి విశ్రాంత ఉద్యోగి పత్తిపాటి రాములు(73) ఆయన స్వగృహంలో ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు.రాములుకు 4 పిల్లలు ఉన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపంపార్థసారధి రాజు,రాములు ఇరువురు సీనియర్ సంఘ సభ్యులు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం తెలిపింది.సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్,చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు,బోడేపూడి బాబు,అద్దంకి వెంకటరత్నం, కృష్ణయ్య, మధుసూదన రాజు,సాంబశివరెడ్డి ,ప్రకాశరావు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



## హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్ ప్రణాళిక సదస్సు





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )–మండలపరిధిలోని బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ సదస్సును సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. కేటీపీఎస్ డిఈ నాగరాజు సదస్సుకు విచ్చేసి పిల్లలకి అర్థం అయ్యేలా వాళ్లకి కెరీర్ గైడెన్స్ వివరించారు.నాగరాజు మాట్లాడుతూ పదో తరగతి తర్వాత ఏమి అవ్వాలి. వాటిని చేరుకోవడానికి ఏ కోర్సులు తీసుకుంటే ఎటువంటి ఉద్యోగాల్లోనికి వెళ్ళవచ్చు అనే విషయాలను విద్యార్థులకు బోధించారు. జీవితంలో స్థిరపడడం అనేది ఎంతో సులభం కానీ దానికి సరైన గురితో ముందుకు వెళ్లాలని, ఆ లక్ష్యాన్ని పదవ తరగతి లోపే ఏర్పాటు చేసుకోవాలని అదే లక్ష్యంతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని నీరజ, స్టాఫ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి , చంద్రావు , రాజేశ్వరి , విజయ, జ్యోతి, వెంకటేశ్వర రావు, ఫౌండేషన్ సభ్యులు వినయ్ ,లెంటిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం టేకులపల్లి మండలంలో చోటుచేసుకుంది. టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి నుంచి తడికలపూడి వైపు వెళ్తున్న తావూరియతండాకు చెందిన హమాలి కార్మికుడు గుగులోత్ గోపి (35)ఆదివారం రాత్రి టేకులపల్లి నుంచి తన స్వగ్రామమైన తావుర్యతండాకు వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కకు మల్టీ కొట్టి మృతి చెందాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతుని మృతదేహాన్ని ఇల్లందు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు భార్య రోజా ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘన సన్మానం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అన్నపురెడ్డిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లాకి వెళుతున్న డి అన్నపూర్ణను సోమవారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్ ఎంపీడీవో కు సెలవా కప్పి, శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16 న జరిగే బంద్ ను జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం లచ్చగూడెం, కిష్టారం, కోయగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. ఆ విదానాల ఫలితంగా దేశంలో పేదరికం పెరిగిందన్నారు. కార్పోరేట్లకు దేశ సంపదను దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. 200రోజుల పని, రూ 600 ల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం అమలు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం కోయగూడెం ఓసి 2 నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహారావు, దొడ్డ సంపత్,జోగ దశరథ్, దొడ్డ కోటేశ్వరరావు,చింత రమేష్,చుక్కమ్మ, గంగమ్మ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**ఈ.బయ్యారం సీఐ శివ ప్రసాద్**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– పినపాక, కరకగూడెం మండలాల్లో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివ ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం ఆయన పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు. అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు,జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## రొయ్యల రామ్ చరణ్ ను సన్మానించిన. వైస్ ఎంపీపీ దారా, ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ విభాగంలోని సైన్స్ఫేర్లో ప్రథమ స్థానంలో నిలిచి ఇటీవల సబ్ కలెక్టర్ రాంబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి చేతులు మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి రొయ్యల రామ్చరణ్ను సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిర్, సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షతన నిర్వహించని కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ సైన్స్ఫేర్లో ప్రత్యేక ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన రొయ్యల రామ్ చరణ్ తన ఆశీస్సులు అందిస్తున్నానని అన్నారు. ఈ క్రమంలోనే పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన రామ్ చరణ్ రాబోయే కాలంలో ఎన్నో విజయాలను ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి, భాస్కరాచారి, రామారావు, సైదులు, విజయశేఖర్ రెడ్డి (చిన్ని ) అమృత కుమారి, జగదీశ్వరి, తదితరులు ఉన్నారు.



## పంచాయతీకి వచ్చే నిధులు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించండి

**– టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శంకర్**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పంచాయితీలకు వచ్చే నిధులు తప్పకుండా ప్రజలకు ఉపయోగపడేలా సంబంధిత అధికారులకు టిడిపి పినపాక మండల ప్రధాన కార్యదర్శి ధర్మరాజుల శంకర్ కోరారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆయన మాట్లాడారు. జానంపేట పంచాయితీలో సిసి రోడ్లు వస్తున్నాయని సంతోషకరమన్నారు. జానంపేటలో స్మశాన వాటికకు సరైన రోడ్డులేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై నాలుగు సంవత్సరాలుగా మొరపెట్టుకుంటున్న కూడా ఈ రోడ్డు గురించి పట్టించుకున్న వారు లేరన్నారు. ఇప్పుడు అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ అభివృద్ధి పనులు నడుస్తున్నందున అధికారులు స్పందించి ఈ రోడ్డుని వేయగలరని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు సైతం ఈ సమస్యపై స్పందించాలని కోరారు.

# కొత్తగూడెం ఏరియాలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులకు (క్లరికల్ స్టాఫ్) , అధికారులకు సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంపై ఐటి జిఎం, ఐటి డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న వారిని ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అనంతరం ఎం.శ్రీనివాసరావు డిజిఎం(ఐటి) హాజరైన ప్రతి ఒక్కరికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ అవగాహన సదస్సు వివరములు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, ఎస్.ఓ.టు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఏజెంట్ పివి.కే.5ఇంక్లైన్ బి.రవీందర్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, మేనేజర్ ఐటి కే.శేషశ్రీ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.వెంకటేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ బి.మాధవ్, ఎస్ఈ (ఈ,ఎం) కరిముల్లా, విశ్వేశ్వరరావు, డీజీఎం పీవీకే.5ఇంక్లైన్ పాలడుగు శ్రీనివాస్, డివైపిఎం ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం. మురళి, వి. అజయ్, జి. సంఘా మిత్ర, ఎస్ఈ(ఐఈడి) కే.ఆర్. నాగభూషణం, మెడికల్ ఆఫీసర్ ఎం.పరశు రాములు, అనిల్ , ఇతర ఉద్యోగులు (క్లరికల్ స్టాఫ్), అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎంపిడిఓ మంద మంగమ్మ కు ఆత్మీయ సన్మానం..



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)– పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చుంచుపల్లి మండలం నుండి బదిలీపై మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్తున్నటువంటి ఎంపీడీవో మంద మంగమ్మ కు సోమవారం చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ బదిలీ వేడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షురాలు బాధావత్ శాంతి ,జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు మండల ఎంపివో గుంటి సత్యనారాయణ మండలం ప్రజా పరిషద్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ పతకం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా వైస్ ప్రెసిడెంట్ ను కలిసిన ఐఎన్టియుసి నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లో పలు సమస్యలపై కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కు కిష్టారం ఓపెన్ కాస్ట్ నాయకులు, ఉద్యోగులు సోమవారం కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యలను విన్నవించడం జరిగింది. ముఖ్యంగా పి.వి కాలనీలో "ఆర్వో ప్లాంట్" ఏర్పాటు చేయాలని, కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని కిష్టారం ఓపెన్ కాస్ట్లో మ్యాన్ పవర్ పెంచాలని, యాక్టింగ్ చేసిన వాళ్ళకి ప్రమోషన్ ఇప్పించాలని కోరారు. అనంతరం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బాలాజీ, అఫ్రోజ్, యాకూబ్, సాగర్, నజీర్, అజీజ్, రాజేశ్వరరావు, అన్వర్, శ్రీనివాస్, నాయకులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిశెట్టి సామెల్ తోనే మా ప్రయాణం..

-



**మహబూబాబాద్ జిల్లా ప్రజలు.. మద్ది శెట్టికి జనబలం...**

దమ్మపేట సూర్య (మేజర్న్యూస్) – గత అయిదు సంవత్సరాలనుండి జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెల్ అడుగుజాడల్లో పయనిస్తూ కలిసి నడుస్తున్న మహబూబాబాద్ జిల్లా లోని ఖానాపూర్, గంగారం, కేసముద్రం, గూడూరు,గార్ల బయ్యారం,మహబూబాబాద్, మండలాలకు చెందిన సుమారు 120 గ్రామాల్లో ఉన్న బీ యస్ యస్ ఎం కార్యకర్తలు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ నాయకుడు మద్దిశెట్టి సామెల్ ఆదేశాలు అనుసారం పయనించాలని నిర్ణయించుకున్నట్లు ఆ గ్రామాల ప్రజలు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ క్రమంలోనే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మద్దిశెట్టి సామెల్ వెనుక ఉండి ఆయన నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించే దిశలో కృషి చేస్తామని కార్యకర్తలు, మహిళలు తెలిపారు.ప్రజా నాయకుడు మద్దిశెట్టి సామెల్ తోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని ఈ దిశలో ఆయన ఉన్న కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేస్తామని తెలిపారు.



# సిఎంపిఎఫ్‌లో అవినీతిపై సిబిఐ దర్యాప్తు జరిపించాలి

**– బిఎంఎస్ జాతీయ నాయకులు కోత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్:**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –సిఎంపిఎఫ్ లో జరిగిన రూ 900 కోట్ల కుంభకోణం పై సీబీఐ ద్వారా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కార్మికుల కష్టార్జితమైన సిఎంపిఎఫ్ సొమ్ము ను దోచుకోవడానికి ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించబోమని బిఎంఎస్ జాతీయ నాయకులు కోత్తకాపు లక్ష్మారెడ్డి తెలిపారు. అలాగే సిఎంపిఎఫ్ కార్యాలయం మొత్తం కూడా ప్రక్షాళన చేయాలని కోరుతూ అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఝూర?ండ్ లోని రాంచీ సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యలయం వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. అవినీతి సొమ్మును రాబట్టి అవినీతికి పాల్పడిన అధికారులపై కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ అవినీతి పోరాటంపై మిగతా కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా బిఎంఎస్ పోరాటానికి మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ అవినీతిపై ఏబికేఎంఎస్ –బిఎంఎస్ కార్యదర్శి మాట్లాడుతూ పి మాధవ నాయక్ ఈ పోరాటానికి కార్మికులు,అధికారులు, అధికార సంఘాలు నోరు మెదపకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేసారు. సీఎం పిఎఫ్ లో జరుగుతున్న అవినీతి కేవలం కార్మికుల సొమ్ము మాత్రమే కాదు ఇది అధికారులు కార్మికులు ఉమ్మడిగా కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి దాచుకున్న డబ్బాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పోరాటాన్ని ఉధృతం చేసి సీఎం పిఎఫ్ లో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేసి సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

# సి సి రోడ్డులు శంకుస్థాపన

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో ఆళ్లపల్లి మండల పరిధిలోని ముత్త పురం 1, కొమ్ము గూడెం 3 రోడ్లకు సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సదానంద చారి కోశాధికారి తులం ముతిలింగం, సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్, పాయం సూరయ్య, వార్డు సభ్యులు సుశీల సురేందర్ కాంగ్రెస్ నాయకులు ఊ కే పాపయ్య, లక్ష్మీనారాయణ శేఖర్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ బుచ్చి రాములు గ్రామ పెద్దలు జోగయ్య సారయ్య శేఖర్ ముత్తయ్య బుడ్డయ్య పరమయ, సిపిఐ నాయకులు వజ్జ పగడయ్య,శివ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిజోరాం గవర్నర్ ను కలిసిన మిరియాల దంపతులు

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ప్రజా సేవకులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు లయన్ మిరియాల చంద్రమోహన్ లయన్ మిరియాల వినయ దంపతులు సోమవారం రాజ్ భవన్ లో మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించారు.



## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్‌హాల్‌లో వెంకట పుల్లయ్య అధ్యక్షులు అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2024 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులకు సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ సేకరించాలని రాష్ట్ర కార్యవర్గ ఎన్నికకు సభ్యత్వాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గెజిటెడ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ టిఎన్ఎన్ రవికుమార్ , సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలేష్ లకు ప్రాథమిక సభ్యత్వాన్ని ఇవ్వడం జరిగింది. సభ్యత్వ నమోదు పుస్తకాలను సంబంధిత అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, కోశాధికారి కష్టాల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు దసరా, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జయ అబ్రహం, భద్రాచలం డివిజన్ కార్యదర్శి తిరుపతి రావు, వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనకదుర్గ, రమేష్, ప్రొఫెసర్ చిన్నప్పయ్య, రాంబాబు, సాయి నారాయణ, టి వెంకటేశ్వర్లు, ఆనంద్, ముత్తయ్య ,లెలీన, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా సూర్యనమస్కార కార్యక్రమాలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణములో మాఘమాసము–2024 ను పురస్కరించుకొని ఫిబ్రవరి 10తేదీ నుండి మార్చి 12 వరకు నెలరోజులు శ్రీ ఛాయా ఉషా పద్మినీ సమేత సవితృ సూర్యనారాయణ స్వామి వారికి ప్రీతిగా ప్రతి రోజు సూర్యనమస్కార కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడుచున్నవి. ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అయిన సూర్యనారాయణ స్వామివారి ఆరాధన వల్ల పరిపూర్ణమైన ఆయురారోగ్యములు కల్గునని కార్యనిర్వాహణాధికారి కె. సులోచన తెలిపారు. కావున, భక్తులు ప్రతిరోజూ ఈ మాఘమాస సూర్యారాధన కార్యక్రమంలో పాల్గొని శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి, సూర్య భగవానుని అనుగ్రహము పొందాలని కోరారు. ఆసక్తిగల భక్తులు నెలరోజుల గోత్రనామార్చనకు రూ 1120/–లు చెల్లించి, రషీదు పొందాలని తెలిపారు. సోమవారం 92 మంది భక్తుల గోత్రనామాలతో పూజలు చేయడం జరిగినవని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈఓ , అర్చక, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కులవృత్తి చేతి వృత్తి కళాకారుల పథకాన్ని ఆన్లైన్ నమోదు చేసుకోవాలి







**–జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తి చేతి వృత్తి కళాకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్లైన్ నమోదు చేసుకునేందుకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధ్యక్షతన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తి చేతి వృత్తి కళాకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ కులవృత్తులు,చేతివృత్తులు లాభదాయకంగా మార్చడం వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై ఏర్పాటు చేసిన ఈ సెమినార్లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వి సద్వినియోగం చేసుకునేలాగా చూడాలని సూచించారు. కుమ్మరి, కమ్మరి, మంగలి, వడ్రంగి, రజక,వడ్డెర, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారంతా ఈ పథకం ఆర్థిక సహాయానికి అర్హులు అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్,రేషన్ కార్డ్ వంటి ధ్రువీకరణ పత్రాలతో సిఎస్సి సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద లబ్ధిదారులకు మొదటి విడుదల లక్ష రూపాయల రుణం మంజూరు ఉంటుందని నిర్ణీత వ్యవధిలో చెల్లించిన వారికి తిరిగి రూ 2 లక్షల రుణం మంజూరు ఉంటుందని ఆయన తెలిపారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ బాలానగర్ డిఎఫ్ఓ శివకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రాముఖ్యత మరియు పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృత్తిదారులకు కళాకారులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. సమావేశం అనంతరం సదస్సులో పాల్గొన్న వారి సందేహాలను సంబంధిత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాధికారులను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది కళాకారులు హాజరయ్యారు. కె శివరామ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ , ప్రోగ్రాం కోఆర్డినేట్ పథకం వివరణత్మక ప్రదర్శనను అందించారు మరియు స్కీం లో నమోదు చేసుకోవడానికి దశల వారి విధానాన్ని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆకుల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.